క్లుప్తంగా

రేవంత్‌రెడ్డి, కొమ్మూరి చిత్రపటాలకు క్షీరాభిషేకం



జనగామ: రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు చేసిన ప్రకటనను స్వాగతిస్తూ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. పద్మశాలీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల బాలరాజు, జనగామ పోపా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా పద్మశాలి సెల్ అధ్యక్షులు సామల పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం

దేవరుప్పుల: ఎస్సీల ఆత్మగౌరవ కోసం కొనసాగుతున్న పోరాట నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం చరిత్రాత్మక నిర్ణయమని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈరెంటి విజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ కార్యరూపందాల్చి ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పాటుపడాలన్నారు. ఎస్సీల జీవితాల్లో వెలుగు నింపేందుకు దోహదపడే కార్పొరేషన్ ప్రకటన పట్ల సీఎం రేవంత్‌రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

‘15 ఎంపీ సీట్లు గెలవడం ఖాయం’



జనగామ రూరల్: ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 15 స్థానాలు గెలవడం ఖాయమని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని 26 వార్డు అధ్యక్షుడు శ్రావణ్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర, దేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని పార్టీకి అధిక మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు కార్తీక్, ధీరజ్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల నిరసన



జనగామ రూరల్: జనగామ మండలం నాయబ్ తహసీల్దార్‌పై జరిగిన దాడి నేపథ్యంలో శనివారం రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ కొమురయ్య ఇతర ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భోజన విరామం సమయంలో ఈ కార్యక్రమం చేపట్టిన వారు.. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

దాడికి పాల్పడిన వ్యక్తుల అరెస్ట్

జనగామ మండల తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా విధులుగా నిర్వహిస్తున్న జగన్‌పై దాడి చేసిన ఆరుగురిని శనివారం ఎస్సై ఎం.భరత్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వడ్లకొండకు చెందిన ముల్కల శ్రీనివాస్, రాజు, మల్లేష్, నాగరాజు, తరుణ్ రిజిస్ట్రేషన్ విషయంలో విధుల్లో ఉన్న రెవెన్యూ అధికారిపై దాడి చేయగా అరెస్ట్ చేశామని సీఐ రఘుపతిరెడ్డి వివరించారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

జఫర్‌గఢ్: రేగడితండా గ్రామ శివారు టీబీతండాలోని ‘మా ఇల్లు’ ప్రజాధరణ అనాథ ఆశ్రమ పదోతరగతి విద్యార్థులకు అవోపా మండల శాఖ ఆధ్వర్యాన పరీక్ష సామగ్రిని శనివారం అందజేశారు. గాదె ఇన్నయ్య పుష్ప,అవోపా నాయకులు బెలిదే పూర్ణచందర్, రాజ్‌కుమార్, బజ్జూరి మెడికల్ కృష్ణమూరి పాల్గొన్నారు.

కొడకండ్ల: పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాలోనే కొడకండ్ల మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. శని వారం మండలకేంద్రంలోని ఉన్నత, మోడల్‌స్కూల్, ఏడునూతుల, రామవరం, మొండ్రాయి, గిర్నితండ జ్యోతిబాపూలే పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన పరీక్ష ప్యాడ్లు, కిట్లను ఆయన పంపిణీ చేశారు.

కమిటీ ఎన్నిక

లింగాలఘణపురం: లింగాలఘణపురం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ప్యాట యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంటి రాంచందర్, అధికార ప్రతినిధిగా నక్క వంశీ, ప్రధాన కార్యదర్శి గా అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా బర్రె మల్లేశం, శనివారం ఎన్నికయ్యారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ దివ్య



చిల్పూరు: మాట్లాడుతున్న దూలమ్మ



జఫర్‌గఢ్‌లో..



బచ్చన్నపేట: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ కవిత



తరిగొప్పుల: మాట్లాడుతున్న వసంత

స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు/బచ్చన్నపేట/నర్మెట/జఫర్‌గఢ్/తరిగొప్పుల/రఘునాథపల్లి/

దేవరుప్పుల: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, గర్భిణులు, తల్లులు విధిగా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అన్నారు. జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై తల్లులు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం సూపర్‌వైజర్లు మాట్లాడుతూ పోషకాహార లోపంతో పలు ఆరోగ్య సమస్యలు వస్తాయని, రోజూ తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను జోడించాలన్నారు. తల్లిపాలే శిశువుకు ఆరోగ్యమని తెలిపారు. గర్భిణులు, బాలింతలు ఆకు కూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు, ఐఎఫ్ఏ ట్యాబ్లెట్స్ తప్పని సరిగా తీసుకోవాలని వారు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్ల సంఖ్య పెరగాలి



బ్రిజేష్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

జనగామ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరింత బలోపేతం కావాలంటే అడ్మిషన్ల సంఖ్య పెరగాలని తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీ టీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రిజేశ్ అన్నారు. శనివారం డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆయన.. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. అధ్యాపకులు విద్యార్థులకు దిక్సూచిగా ఉంటూ వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. గెస్ట్, కాంట్రాక్టు, ప్రమోటీ, డైరెక్టర్ రిక్రూటీ అనే తేడా లేకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వర్తించినపుడే.. ఏ వ్యవస్థ అయినా అభివృద్ధి వైపు దూసుకు వెళ్తుందని చెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ నర్సయ్య, కళాశాల సిబ్బంది బ్రిజేష్‌ను సత్కరించారు. ఏఓ సులేమాన్, శ్రీనివాస్‌గౌడ్, రవిప్రసాద్, రాజేశ్‌కుమార్, శైలజ, గణేష్, సంధ్య, మధు, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన కమిటీలకు ఆశీర్వచనం



కమిటీకి ఆశీర్వచనం ఇస్తున్న వేదపండితులు

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ వీరాచల రామచంద్రస్వామి, నవాబుపేట కోదండ రామస్వామి ఆలయాల్లో ఇటీవల ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీలకు శనివారం వేదపండితులు ఆశీర్వచనం చేశారు. జీడికల్‌లో భార్గవాచార్యులు, నవాబుపేటలో లక్ష్మినర్సింహాచార్యుల ఆధ్వర్యంలో జీడికల్ చైర్మన్ ఏలే నర్సింహమూర్తి, నవాబుపేట చైర్మన్ మైదం ప్రభాకర్‌లతో పాటు ధర్మకర్తలకు ఆశీర్వచనం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్‌చందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నర్మెట: సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న కొమ్మూరి

నర్మెట: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను వంద శాతం అమలు చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ. 15 లక్షలతో పద్మశాలి కమ్యూనిటీ హాల్, రూ.15 లక్షలతో ఉన్నత పాఠశాల నుంచి గ్రామ పంచాయతీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం , వెల్దండ ఎస్సీకాలని, మల్కపేట, బొమ్మకూర్, మచ్చుపహాడ్‌లో రూ. 5 లక్షల చొప్పన వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లకు జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డితో కలసి శనివారం భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదిశగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కళ్యాణం మురళి, మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, జిల్లా, మండల నాయకులు ఫరీదుల యాదయ్య, చెవుల పరశురాములు, బండి అశోక్, కూకట్ల చంద్రమౌళి, ప్రెజ్ఞాపురం శ్రీధర్, బైరగోని అంజయ్య, బానోత్ బాల్‌సింగ్, కన్నెబోయిన కృష్ణ, ఎసర్ల అంజయ్య, వలబోజు శ్రీనివాస్, భూపతిరెడ్డి, చెవుల రాజు, అనందాసు నాగరాజు, వీరమల్లు, నర్సింహులు, సత్యనారాయణ, బుర్రా రాజు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: ప్రజలు మెచ్చిన పాలన అందించే దిశగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం శివారు కనీలకుంట్ల,బొంతగట్టునాగారం, అబ్దుల్‌నాగారం గ్రామాల్లో అంబేడ్కర్ భవనం, మహిళా భవనం, కమ్యూనిటీ భవనం, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు గంగం నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, పండుగ కనుకయ్య, ఎదునూరి నర్సింహులు, కావటి సుధాకర్, మంద చంద్రయ్య పాల్గొన్నారు.

కొడకండ్ల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. శనివారం నర్సింగాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సోమనర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్, నాయకులు కప్పల రంగయ్య, పనస రాములు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతితోనే దేశాభివృద్ధి



సన్మానం పొందిన మహిళలతో తహసీల్దార్

చిల్పూరు: మహిళల అభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యమని తహసీల్దార్ సరస్వతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను ఘనంగా సన్మానించారు. మండల శాఖ అధ్యక్షుడు దాసి శ్రవణ్‌కుమార్, పెద్ది వసంత మెమోరియల్ ట్రస్టు చైర్మన్, రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర నాయకుడు పెద్ది వెంకటనారాయణగౌడ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఝల్లారెడ్డి, మండల నోడల్ అధికారి దాసరి గోవర్ధన్, ఎస్.అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులు రాణించాలి



డీఈఓను స్వాగతిస్తున్న పాఠశాల బాధ్యులు

జనగామ: విద్యార్థి దశ నుంచే శాస్త్ర, సాంకేతిక రంగాలపై దృష్టి సారిస్తే భవిష్యత్‌లో రాణించగలుగుతారని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. శనివారం పట్టణంలోని సిద్దిపేటరోడ్డున ఉన్న గీతాంజలి హైస్కూల్లో జరిగిన గ్రాండ్ ఎడ్యుకేషనల్ ఫెస్ట్ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి గౌసియా బేగంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల చేపట్టిన మల్టీ పవర్ హౌస్, స్మార్ట్ స్ట్రీట్ లైట్స్, హోమ్ ఆటోమేషన్, వేపాకుతో నీటి శుద్ధీకరణ, ప్లాస్టిక్ వేస్ట్ బాటిల్స్‌తో నిర్మాణ పనులు, మ్యాథ్స్ ఎక్స్‌పో, థియేటర్ షో, ఫుడ్ వరల్డ్, నేచురల్ మ్యాన్ మేడ్ డిజాస్టర్స్ పరిశోధనలు అబ్బుర పరిచేలా ఉన్నాయని పేర్కొన్నారు. అంతకు ముందు వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రసాద్‌రావు, సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్ వివేకానంద రావు, ప్రిన్సిపాల్ శిల్ప పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

నర్మెట: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరని, ఆవులు, కాడెద్లు, పాడిగేదెల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశువైద్యాధికారి ఎస్ఎల్ మనోహర్ తెలిపారు. మండలంలోని ఇప్పలగడ్డ, లోక్యతండాల్లో మండల పశువైద్యాధికారి నేహ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 58 పాడిగేదెలు, 248 పశువులకు టీకాలు వేసినట్లు నేహ తెలిపారు. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: రైతులు పశువుల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలను తీసుకోవాలని మండల పశువైద్యాధికారి గుర్రం రామారావు అన్నారు. శనివారం మండలంలోని కేసిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్‌ల్లో పశువులకు టీకాలను వేసే క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. వీఏ ఆస్మా, నజీర్, కనకరాజు, మల్లేశం, గోపాలమిత్ర రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



పాలకుర్తి టౌన్: కేన్సర్ వ్యాధి నివారణపై ఏర్పాటు చేస్తున్న ఉచిత మెగా హెల్త్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త కేన్సర్ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఝాన్సీరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేన్సర్‌ను అవగాహనతో అరికట్టవచ్చన్నారు. ఆస్పత్రి జనరల్ సెక్రటరీ డాక్టర్ చతుర్వేది మాట్లాడుతూ కేన్సర్‌ను పరీక్షల ద్వారా గుర్తించి వైద్యం చేయించుకోవాలన్నారు. శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవి రాథోడ్, డాక్టర్ లింగమూర్తి, మండల వైద్యాధికారులు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలగం కుమార్ పాల్గొన్నారు.

ఎన్నిక

లింగాలఘణపురం: మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడిగా వడిచర్లకు చెందిన చిటుకుల అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కొత్తకొండ ప్రణయ్‌చరణ్, కోశాధికారిగా టి.బాలును ఎన్నుకున్నారు. జిల్లా కెమిస్ట్ డ్రగ్గిష్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దేవరాజు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు.

వ్యర్థాల నుంచి ఉత్పత్తులు



ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారుచేసిన వస్తువులతో విద్యార్థులు

జనగామ రూరల్: ప్లాస్టిక్ వ్యర్థాలతో చక్కటి కళాఖండాలు తయారు చేసి ఆర్థిక ఉత్పత్తులుగా తీర్చిదిద్దడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శం అని స్టేట్ ఎన్‌జీసీ ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో భారత పర్యావరణ అడవుల శీతోష్ణస్థితి మంత్రిత్వ శాఖ రాష్ట్ర నేషనల్ గ్రీన్ క్రాఫ్ట్స్ ఆధ్వర్యాన ‘ది బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఎగ్జిబిషన్’ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 58 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని పలు వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించలేక పోయినా.. కనీసం సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వదిలేయాలన్నారు. ప్రతి ఒక్కరూ భిన్నంగా ఆలోచించి ప్లాస్టిక్ వ్యర్థాలతో అవసరమైన ఉత్పత్తులను తయారు చేయాలని కోరారు. అనంతరం ప్లాస్టిక్‌తో తయారు చేసిన ఉత్తమ వస్తువులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రథమ బహుమతి నర్మెట కేజీబీవీ, ద్వితీయ బహుమతి ఇటుకాలపల్లి జెడ్పీఎస్ఎస్, తృతీయ బహుమతి లింగాలఘణపురం కేజీబీవీ, కన్సలేషన్ బహుమతులను తరిగొప్పుల ఉన్నత పాఠశాల, పట్టణంలోని బాలికల పాఠశాల విద్యార్థులకు అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్ గౌసియా బేగం, ఉపాధ్యాయులు రామవజ్జం, అనిల్, నవీన్, జ్యూరీ, సాయిశ్రీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుడిసెల ఏర్పాటుతో ఉద్రిక్తం



గుడిసె వాసులతో మాట్లాడుతున్న ఏసీపీ, తహసీల్దార్

బచ్చన్నపేట : గోపాల్‌నగర్ జీపీ చిన్నరామన్‌చర్ల రెవెన్యూ శివారున ఉన్న 174 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో పలు గ్రామాల పేదలు సుమారు 200 మంది సీపీఎం ఆధ్వర్యంలో శనివారం గుడిసెలు వేసుకోవడానికి పూనుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అడ్డుకుని ఈడ్చుకెళ్లడంతో ఆరు గంటల పాటు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం ఏసీపీ దామోదర్‌రెడ్డి, నర్మెట సీఐ సాయిరమణ, తహసీల్దార్ విశాలాక్షి అక్కడికి చేరుకుని పేదలతో మాట్లాడారు. ప్రభుత్వ భూమి కనుక అక్రమంగా గుడిసెలు వేయొద్దు.. లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బంది కలిగించొద్దు.. అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా నలుగురు సీపీఎం నాయకులను అరెస్ట్ చేసి నర్మెట పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎస్సై కంకల సతీష్, తరిగొప్పుల ఎస్సై శ్వేత, ఆర్ఐ శ్రీనివాస్‌రావు, సీపీఎం నాయకులు మిన్నాలపురం ఎల్లయ్య, రామగళ్ల అశోక్, పర్వతం నర్సింహులు, అన్నెబోయిన రాజు, రాములు, ఎల్లమ్మ, మనీ, కనుకమ్మ, బాలరాజు, యాదగిరి పాల్గొన్నారు.

కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్రం

● బీఆర్ఎస్ నాయకులు



జనగామ: మాట్లాడుతున్న సిద్ధిలింగం

జనగామ: కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది.. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ పి.జమునలింగయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, కౌన్సిలర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో కవితను అరెస్ట్ చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, కవిత, కేసీఆర్‌కు తామంతా అండగా ఉంటామని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, కుట్ర రాజకీయాలకు తెరలేపుతూ అడ్డదారిలో అధికారం కోసం ఆరాటపడుతోందని విమర్శించారు. కొంత మంది రాజకీయ లబ్ధి కోసం పార్టీని వదిలి వెళ్లినా తమకు జరిగే నష్టం ఏమీ లేదని చెప్పారు. జనగామ, చేర్యాల ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రూ.30 కోట్ల నిధులు తీసుకు వస్తే.. కాంగ్రెస్ నాయకులు తామే తెచ్చినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనగామ వీరేందర్‌రెడ్డి, యాదగిరి, నీల రామ్మోహన్, సలీం పాల్గొన్నారు.

కవిత అరెస్టు సరికాదు

నర్మెట: ఎమ్మెల్సీ కవిత అరెస్టు సరికాదని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీ కోఆప్షన్ ఎండీ గౌస్, ఉమ్మడి మండలాల పార్టీ కోఆర్డినేటర్ పెద్ది రాజిరెడ్డి అన్నారు. లిక్కర్ కేసులో కవితను ఈడీ అరెస్టు చేయడాన్ని నిరసనగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీరటి సుధాకర్, కంతి రాజలింగం, ఆమెడపు కమలాకర్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చిలువేరు లింగం, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం, రాజేశ్వర్‌గౌడ్, సిద్దిని మహిపాల్, యాదగిరి, పోషయ్య, రవీందర్, ఉప్పలయ్య, రమేష్, జైపాల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ, డైరెక్టర్ బాలచందర్, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, ఎంపీటీసీ కనుకయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.


రాస్తారోకో..



పాలకుర్తి: రాస్తారోకో చేస్తున్న దయాకర్‌రావు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

పాలకుర్తి: ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నవీన్, మల్లేశం, ఎంపీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, మదార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు



మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

బచ్చన్నపేట: భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు, బావుల్లో నీరు తగ్గి చేతికి వచ్చిన వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందొద్దని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ నూకల బాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలు బొమ్మకూర్ రిజర్వాయర్‌కు చేరుకున్నాయని అక్కడి నుంచి కన్నెబోయిన గూడెం, వెల్దండ, లద్నూర్ రిజర్వాయర్లకు నీటిని పంపింగ్ చేస్తున్నారని తెలిపారు. అలాగే కాల్వల ద్వారా కూడా నీటిని వదులుతారన్నారు. త్వరలోనే మండలానికి చేరుకుంటాయని, ఎండిన పంటలను కాపాడుకోవచ్చునని తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి గోదావరి జలాలను తెప్పించారని వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొడవటూర్ దేవస్థాన చైర్మన్ గాలి కృష్ణ, ఎంపీటీసీ మసూద్, నాయకులు బాల్నె రమేష్, రాజేష్, చల్ల రమేష్‌రెడ్డి, మల్లం శ్రీనివాస్, నన్నెమియా, నిమ్మ కర్ణాకర్, అల్వాల ఎల్లయ్య తిరుపతిరెడ్డి, మహిపాల్ రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నర్మెట: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక పార్లమెంట్ స్థానాలు సాధించడం ఖాయమని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. మండలంలోని ఆగాపేట, మాన్సింగ్‌తండా, మచ్చుపహాడ్, అమ్మాపూర్, వెల్దండలలో రూ. 10.30 లక్షల జిల్లా పరిషత్ నిధులతో సైడ్ డ్రెయినేజీ, బోరువెల్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు జెడ్పీ కోఆప్షన్ ఎండీ గౌస్, వైస్‌ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డిలతో కలసి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఎంపీటీసీలు ఏర్పుల చైతన్య, బానోత్ లలిత , లింగాల లక్ష్మి, రామిని శివరాజ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామంలో రూ.10లక్షల నిధులతో చేపడుతున్న మహిళా కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్ ప్రారంభించి మాట్లాడారు. రాంచంద్రు, నర్మద తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు..

పాలకుర్తి: చెన్నూరు, గుడికుంట, చీమలభాయి తండా, రాఘవపురం గ్రామాల్లో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్ నిధుతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఎంపీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు ఉన్నారు.

సీసీ రోడ్డు, బోరు పనులు..

జనగామ రూరల్: పసరమడ్ల గ్రామంలో సీసీ రోడ్డు, అలాగే బోరు పనులను ఎంపీపీ మేకల కళింగ రాజు ప్రారంభించారు. మిద్దెపాక సిద్దులు, మంజుల, సంజీవ, కుమారస్వామి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి నాటికి ఆలయ అభివృద్ధి

చిల్పూరు: కాకతీయుల కాలంలో నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయాన్ని భక్తులు, దాతలు, ప్రజల సహకారంతో శ్రీరామనవమి నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా అభివృద్ధి చేస్తానని ఆలయ చైర్మన్ కోరుకొప్పుల హరికిషన్ అన్నారు. నష్కల్ గ్రామంలో శనివారం ఆలయ అభివృద్ధిపై ఎంపీటీసీ శిరీష అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సురేష్, సాంబయ్య, మణి ఉన్నారు.

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన చింత జీవన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇల్లందుల రాజనారాయణ శనివారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

ఆర్థికసాయం

తరిగొప్పుల: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పేద దంపతులు పల్లె మహాలక్ష్మి, సంతోష్‌ల కుమార్తె పల్లె సౌమ్య వివాహం శనివారం జరిగింది. కాగా, వాస్విక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిడిగొండ నరేష్ కుమార్, వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి తమవంతు సాయంగా రూ15వేలు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏడెల్లి శ్రీనివాస్ రూ.3,000, అల్లిబిల్లి ప్రసాద్‌కుమార్ రూ.5,000 నగదును అందజేశారు. ఎదునూరి రాజు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

జఫర్‌గఢ్: ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని తహసీల్దార్ ఆంజనేయులు కోరారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వెంటనే స్పందించిన తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ సుమన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, బ్యానర్లను సిబ్బంది ద్వారా తొలిగించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.

సంతాపం

లింగాలఘణపురం: నేలపోగులకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చారబుడ్ల ఆగారెడ్డి (85) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. పార్టీ అభివృద్ధిలో ఎంతో సేవ చేసిన ఆగారెడ్డి మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సదానందం , మండల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ఝాన్సీరెడ్డికి వినతి

పాలకుర్తి: విద్యుత్ సబ్ స్టేషన్లలో తొలగింపునకు గురైన తాత్కాలిక విద్యుత్ ఆపరేటర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న కోరారు. ఈ మేరకు ఆయన ఆపరేటర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు.